గౌరి ప్రొడక్షన్స్
సమర్పించు
తోటలో పిల్ల
కోటలో రాణి
దర్శకత్వం
కె.విశ్వనాథ
నిర్మాత
కె.భావనారాయ
పూర్ణా రిలీ

తోటలో పిల్ల—కోటలో రాణి

(కథా సంగ్రహము)

మణిపుర దేశాన్ని పాలించే కామపాలుడు - శృంగార లోలుడు. "యౌవ్వనం పోకుండా - వృద్ధాప్యం రాకుండా చేయగల శక్తి ఏదైనా వుందా" అని ఒకనాడు నిండు కొలువులో పండితుల్ని ప్రశ్నిస్తాడు. అహోబిలుడనే రాజ వైద్యుని ద్వారా "నవద్వీపంలో కామందకుడనే రాక్షసుని కావలిలోవున్న 'యౌవ్వన ఫలాన్ని' ఆరగిస్తే ముసలితనం రాదని" తెలుసుకుంటాడు. ఎవరైతే యౌవ్వన ఫలం తెస్తారో వారికి అర్థరాజ్యం యివ్వబడుతుందని ప్రకటిస్తాడు. మహారాణి సోదరుడూ, మణిపుర సేనానీ అయిన దుర్జయుడు తన అనుచరుడైన కాకారాయుడ్ని వెంటబెట్టుకొని యౌవ్వన ఫలం కోసం బయలుదేరుతాడు. ఎన్నో కష్టాలు పడి నవ ద్వీపం చేరుకుంటాడు. అక్కడ కామందకుడనే రాక్షసుని చెల్లెలైన "చంచల" మోహజాలంలో చిక్కుకొని బందీ అవుతాడు.

దుర్జయుడు ఎప్పటికీ తిరిగి రాకపోవడం చూసి మహారాజు సోదరుడైన "విజయరామరాయలు" తన మిత్రుడైన "ఏకాంతం" తో కలసి రహస్యంగా నవద్వీపానికి ప్రయాణం కడతాడు. త్రోవలో విజయునికి కొన్ని అపురూపమైన వస్తువులు లభిస్తాయి. వాటి సహాయంతో నవద్వీపం చేరుకొని; చంచలను ఏమార్చి కామందుకుడ్ని సంహరించి మహత్తరమైన మణిబంధాన్నీ, యౌవ్వన ఫలాన్నీ సంపాదిస్తాడు. బందీలుగావున్న దుర్జయుడ్ని కాకాను విడిపించి రాజ్యానికి తిరిగి వస్తాడు.

ఎన్నో కష్టాలు పడి సోదరుడు తెచ్చియిచ్చిన యౌవ్వన ఫలాన్ని, మహారాజు తన భార్య అయిన రాణి రాగవతికి ఇస్తాడు. కాని రాణి భర్తను మోసంచేసి ఆ ఫలాన్ని తన రహస్య ప్రియునికిస్తుంది. అది కళ్ళారా చూసిన కామపాలుడు రాగవతినీ, ఆమె వలపుగాణ్ణీ వధిస్తాడు. సింహాసనాన్ని విజయునికి అప్పగించి విరక్తితో అడవులకు వెళ్ళిపోతాడు. అన్నగారి ఖడ్గాన్ని సింహాసనంపై ఉంచి పరిపాలన సాగిస్తుంటాడు విజయుడు. ఇది సహించలేని

దుర్జయుడు, విజయుడ్ని పదభ్రష్టుడ్ని చేయడం కోసం ఒక నాటకం ఆడుతాడు. మాటలతో విజయుడ్ని రెచ్చగొట్టి స్త్రీజాతిపై పగతీర్చుకోవలసినదని బోధపరుస్తాడు. రోజూ ఒక స్త్రీని పెళ్ళిచేసుకొని, తెల్లవారేసరికల్లా ఉరితీయించమంటాడు. ఈ అమానుష కృత్యానికి విజయుడు మొదట్లో అంగీకరించకపోయినా అన్నగారికి జరిగిన అన్యాయం తలుచుకుని స్త్రీజాతిని నాశనం చేయడానికి కంకణం కట్టుకుంటాడు.

ఈ రభస అంతా చూసి అసలు పెళ్ళే చేసుకోనని ప్రతిజ్ఞ చేసి బ్రహ్మచర్యం అవలంబిస్తాడు-ఏకాంతం. కాని "శ్రీమతి" అనే పువ్వులమ్ముకునే అమ్మాయి-ఏకాంతాన్ని ప్రేమిస్తుంది. "ఎప్పటికైనా నిన్నే పెళ్ళి చేసుకుని నీ బ్రహ్మచర్యం వదల గొడతాను" అని శపథం చేస్తుంది శ్రీమతి.

మహారాజు రోజూ ఒక కన్యను పెళ్ళిచేసుకొని చంపిస్తున్నాడని తెలుసుకున్న ప్రజలు ఉద్రేకపూరితులై విజయునిపై తిరగబడాలని చూస్తుంటారు.

తోటమాలి మల్లన్న కూతురు-గౌరి, తన స్నేహితురాలైన శ్రీమతితో మహారాజు చేస్తున్న అత్యాచారాలను గురించి చర్చిస్తుంది. మహారాజు మంచివాడేనని యూహింసా కొండకు కారకుడు దుర్జయుడేనని తెలుసుకుంటుంది. ఇంతలో అక్కడకు వచ్చిన దుర్జయుడు గౌరి సౌందర్యానికి, వాక్చాతుర్యానికి ముగ్ధుడౌతాడు. అధికారమదంతో దురుసుగా ప్రవర్తించబోయిన దుర్జయునికి ఎదురు తిరుగుతుంది గౌరి. పగబట్టిన దుర్జయుడు కత్తికి బాసికం కట్టి గౌరికి మహారాజుతో పెళ్ళి జరిపిస్తాడు. తోటలో పుట్టిన సామాన్య యువతి గౌరి- మహారాణిగా కోటకు వెళ్తుంది. స్త్రీలల్లో పతివ్రతలున్నారనీ; గడువిస్తే తన సౌశీల్యాన్ని ఋజువు చేసుకుంటానని విజయునితో వాదిస్తుంది గౌరి. వివేకవంతుడైన విజయుడు ఆమె కోరికను మన్నించి ఆరుమాసాలు గడువిస్తాడు. అంతవరకూ ఇంకే స్త్రీని పెళ్ళిచేసుకోనని అభయమిస్తాడు. గౌరిని ఏకశిలా భవనంలో బంధిస్తాడు. ఈవిధంగా మహారాజు చేస్తున్న అరాచకాన్ని ఆపగల్గింది గౌరి.

ఏకాంతంగా బ్రతుకుతున్న ఏకాంతానికి సంసారంలో కల మాధుర్యాన్ని చవిచూపిస్తుంది శ్రీమతి. శ్రీమతిని పెళ్ళి చేసుకుంటాడు ఏకాంతం-కాని ఆమె శీలంపై సందేహం తీరక ఆమెను పరీక్షించాలని తీర్థయాత్రల నెపంతో ఇల్లు విడిచి వెళ్తాడు.

ఇచ్చిన గడువు లోగా తన సౌశీల్యాన్ని ఎలా ఋజువు పరచుకోవాలో తెలియక బాధపడ్తున్న గౌరికి, ఒక వశ్యౌషధం తెచ్చియిస్తుంది శ్రీమతి. ఆ విభూతిని తన భర్తపై జల్లాలని మారువేషంలో బయలుదేరిన గౌరి త్రోవలోనే మనసు మార్చుకుని ఆ మంత్రభస్మాన్ని అక్కడే పారవేసి తిరిగి ఏకశిలాభవనానికి వెళ్ళిపోతుంది.

గౌరి విసిరిన మంత్రభస్మం పుట్టలో వున్న ఒక నాగకన్యశిరస్సుపై పడుతుంది. ఆ విభూతి మహిమవల్ల నాగకన్య గౌరికి వశమై ఆమెకొక ఉంగరాన్ని ఇస్తుంది. ఆ ఉంగరం యొక్క ప్రభావంతో ఎవరికీ కనిపించకుండా భర్తమందిరానికి వెళ్తుంది గౌరి. ఆదమరచి నిదురిస్తున్న భర్తకు సేవలు చేస్తుంది. అదే సమయానికి విజయుణ్ణి తుదముట్టించాలని ఒక విషసర్పాన్ని పంపిస్తాడు దుర్జయుడు. ఆ సర్పం విజయుణ్ణి సమీపించి కాటువేస్తుంది. విజయుడు చావుబ్రతుకుల్లో ఉంటాడు. తనకు పతిభిక్ష పెట్టమని నాగకన్యను ప్రార్థిస్తుంది గౌరి. నాగకన్య మహిమవల్ల కాటేసిన సర్పమే తిరిగివచ్చి విషాన్ని పీల్చి వెళ్తుంది. తన ప్రయత్నం విఫలమయినందుకు మండిపడతాడు దుర్జయుడు.

తన భర్త దాచుకున్న డబ్బు యిమ్మని అడగడానికి వెళ్ళిన శ్రీమతిని కామించబోతాడు వరహాలశెట్టి. ఈవిషయం ఫిర్యాదు చేయడానికి వచ్చిన శ్రీమతిపై కొత్వాలు; కాకా; సభాపతి ఎవరికి వారే తమమోహాన్ని ప్రకటిస్తారు. న్యాయంగా ప్రవర్తిస్తే శీలం కాపాడుకోవడం కష్టం అని తెలుసుకున్న శ్రీమతి ఒక చక్కని నాటకం ఆడి మహారాజు సమక్షంలో తనకు జరిగిన అన్యాయాన్ని, తన సౌశీల్యాన్ని ఋజువు చేసుకుంటుంది. శ్రీమతి కథ విన్న మహారాజు స్త్రీలలో గుణవతులున్నారని అంగీకరిస్తాడు. త్వరలోనే

తన కుట్ర బయటపడిపోతుందని గ్రహించిన దుర్జయుడు మహత్తరమైన మణిబంధాన్ని అపహరించి విజయుడ్ని చంపాలని కుట్రపన్నుతాడు.

ఓడపై సముద్రవిహారానికి వెళ్తాడు విజయుడు. అతడు విశ్రాంతి తీసుకునే వేళ భయంకరమైన సింహాన్ని విడిచిపెడతాడు - దుర్జయుడు. ఆ సింహంతో హోరాహోరీగా పోట్లాడి దాన్ని వధిస్తాడు - విజయుడు. కాని గాయాలతో సొమ్మసిల్లిపోతాడు. ఆ సమయంలో మణిబంధాన్ని అపహరించి విజయుడ్ని సముద్రంలో త్రోయిస్తాడు.

నాగకన్య సహాయంతో "గౌరి" మోహినిగా మారి భర్తను కాపాడుకుంటుంది. అతని మనసు మారుస్తుంది. అంత వరకు గౌరి రూపాన్ని చూడని విజయుడు మోహినీ గౌరి ఒకరే అని తెలుసుకోలేక పోతాడు. తను చేసిన పాపాలకు పశ్చాత్తాపం పడతాడు.

మహారాజు మరణించాడన్ని ప్రజల్ని నమ్మించి తనే మహారాజౌతాడు దుర్జయుడు. ఏకశిలాభవనానికి వెళ్ళి గౌరిని బలాత్కరించబోతాడు - మణిబంధంయొక్క మహిమవల్ల విజయుడ్ని బంధిస్తాడు. అదేసమయం గౌరిని చూసిన విజయుడు తన భార్యే మోహినిగా మారి తన మనసు మార్చిందని తెలుసుకుంటాడు.

విజయుడ్ని విడిపించాలంటే దుర్జయునివద్ద నున్న మణిబంధాన్ని సంగ్రహించాలి. అందుకు నాగకన్య, గౌరి కలసి ఒక ఎత్తువేస్తారు...?

అదే మణిబంధాన్ని అపహరించాలని చంచలకూడా రంగంలోనికి ప్రవేశిస్తుంది. అక్కడ్నించి... మంత్రాలూ, తంత్రాలూ ఎత్తుకుపై ఎత్తులూ...ఎన్నో జరుగుతాయి.

చివరికి మణిబంధం ఎవరికి చిక్కుతుంది....?

గౌరి తన పాతివ్రత్యం ఎలా నిరూపించుకుంటుంది...?

విజయుడు ఎలా తప్పించుకుంటాడు...?

"తోటలో పిల్ల - కోటలో రాణి" - ఎలాగవుతుంది...?

పాటలు

1 పాట — రచన : వీటూరి

పాడినవారు : జమునారాణి

చంచల:
కుహూ! కుహూ! కుహూ! అని కూసేను వయసు!
దా! దా! దా! అని పిలిచేను సొగసు!
కుహూ! కుహూ! కుహూ! కుహూ - కూసేను వయసు!
దా! దా! దా! దా! పిలిచేను సొగసు!
జివ్వుమని ఎగిరేను - గువ్వలాంటి మనసు!
॥కుహూ॥

చర చర పొంగేను - చక్కని కులుకు!
మిల మిల మెరసేను - చెక్కిలి తళుకు!
గబ గబ కొండలవలె - పెరిగేను కోర్కెలు!
గుబులుమనే గుండెల్లో - పలికె స్వరాలు!
ఈ పరువాల మిస మిసలే - మనకు వరాలు!.... ॥కుహూ॥

నవ నవ లాడేటి - ఒంపుల సొంపు!
విల విల లాడించే - చూపుల కైపు....!
కన్నులున్న హృదయానికి - ఇదే మేలుకొలుపు!
రసికవరుల రంజించే - తీయని వలపు....!
ఈ యౌవ్వనమే - కవ్వించే - కాముని పిలుపు!
॥కుహూ॥

2 పాట — పాడినది పి. బి. శ్రీనివాస్

విజయ్ !

ఒలే! ఒలే! ఒలే! ఒలే! ఒలే!
ఎగిరేటి - చిన్నదానా! సౌఖ్యమా!
కులుకు! తళుకు!

నీ కులుకు – తళుకు! చూసి నిన్నే వలచానే భామా!...
॥ఎగిరేటి॥

విరహాలా కళ్ళదానా!

వయ్యారాల – నడకలదానా!

మ్రోగింది – నా గుండెల్లో – మోహాల వీణ!
నీకోసమే నేను – వచ్చానే మైనా!
రావేమే ఓ నెరజాణా!
వినుమా! ఔననుమా! ఏమంటావ్? సమ్మతమా?....
॥ఎగిరేటి॥

అందరిలా ఊరుకోను!
అనుకున్నది మానుకోను!
ఔనన్నా – కాదని అన్నా – నిన్ను విడువను!
అరచేతిలో నిన్ను – ఆడించుతాను!
స్వరాలే చూపిస్తాను....
కనుమా! నా మహిమ!
ఏమంటావ్? సమ్మతమా?....ఓయ్.... ॥ఎగిరేటి॥

3 పాట   పాడినది : జానకి, జమునా రాణి

గౌరి & శ్రీమతి

గౌరి : అద్దిర భల్లా।
అద్దిర భల్లా। అద్దిర భల్లా। ఆపవె నీజోరూ।
మొగ్గవంటి – చినదానా। నీ మొగుదెవరు....? ॥అద్ది॥

మనసు తెల్లగుండాలి। మనిషి చల్లగుండాలి।
మమతతీర లాలించి నన్నేలువాడే – నారాజు కావాలి।

శ్రీమతి: క రమీసముండాలి। కోరి నన్ను కొలవాలి।
కోతిలా – నావెంట – తిరిగేటి మగడే – నాకురావాలి।

గౌరి : నా సామి కౌగిలిలో। ఒదిగి! ఒదిగి! పోవాలి!
మావారి లాలనలో! నాట్యాలే చేయాలి!

శ్రీమతి: వద్దంటే.... రావద్దంటే....
వద్దంటే నామగడు – బుద్ధిగా ఉండాలి!
పిలిచినంతవరకు తాను కొంగజపం చెయ్యాలి!
॥అద్దిరభల్లా॥

గౌరి : నారాజు కన్నుల్లో – వెన్నెల్లు విరియాలి!
వెన్నెల్లో – సరిగంగ – స్నానాలు చేయాలి!
ఈ సుతో – రేరాజు – మబ్బుల్లో దాగాలి!

శ్రీమతి: పనిపాట్లు తెలియాలి! తనే వంట చెయ్యాలి!
పిల్లా పాప – ఏడిస్తే! ఎత్తుకొని తిరగాలి!

గౌరి : పూవులోని తావివలే! కలసి – మెలసి – ఉండాలి!
వలపులోని తీయదనం – పంచుకొని బ్రతకాలి

శ్రీమతి: మాజోడూ! మాగోడూ!
మాజోడు! మాగోడు – వింతగా మారాలి
ఇరుగు – పొరుగు వారంతా! ఇళ్ళెక్కి చూడాలి
॥అద్దిరభల్లా॥

4 పాట   పాడినది: మాధవపెద్ది సత్యం & జమునారాణి

ఏకాంతం & శ్రీమతి

ఏకాంతం : శ్రీఆంజనేయం! ప్రసన్నాంజనేయం!
అపచారం! అపచారం!
బ్రహ్మచారికిది - అపచారం! .... ॥అపచారం॥

శ్రీమతి : శ్రీఆంజనేయం! ప్రసన్నాంజనేయం!
గ్రహచారం! గ్రహచారం!
అయ్యో! ఇదేమి ఆచారం? ॥గ్రహచారం॥

శ్రీమతి : ఆకూ పోకూ - అందిస్తుంది..!
కష్టసుఖాలకు కలిసొస్తుంది!
పచ్చగ - బ్రతుకున - ముచ్చట తీర్చే
కామధేనువే....! ఆడది....!

ఏకాంతం: అందీ అందక - మురిపిస్తుంది!
అందిన పిమ్మట - వేంచేస్తుంది!

నారికాదు - అది - మాయలమారి!
నమ్ముకుంటె మరి!
శ్రీమద్రమారమణ గోవిందో హారి!

ఏకాంతం: నోటికి తిండి పోనిస్తుందా..!
కంటికి నిద్దుర - రానిస్తుందా..!
కొమ్ములు తిరిగిన మగవాడైనా....
కొంగు తగిలెనా....?....గోవిందా....?

శ్రీమతి : కొంగునె ఉన్నది - వరాల వీణ!
గోట మీటితే - సుఖాల వానా!
బ్రహ్మచారికిది - బోధపడేనా..?
వయసు ముదిరెనా....?

శ్రీమద్రమారమణ గోవిందో హారి!
సంసారం! సంసారం!
మధురం! మధురం! సంసారం!

5 పద్యం   పాడినది: జానకి

గౌరి :

ఉ॥ వింటివి! నావిషాదకథ! పేరిమితో నభయమ్మొసంగి నా
నంటివి! నమ్ముకుంటిని దయామయి! నాధునిసేవ యున్న చా
లంటిని! నాపతిన్ పెనువిషాగ్నుల నాగము కాటు వేయ నె
ట్టుంటివి, సాటిబోటివయి యూరక చూచుచు వేగరావె! నా
కంటికి తెప్పయౌ విభుని కావవె! బ్రోవవె! నాగదేవతా!

6 పాట   పాడినది : జానకి

గౌరి :

హోయీ! హోయీ!....ఓ....
పాలవంటి పడుచుదనం! పాడుతున్నది....!
పాట వినీ - తేత మనసు! ఆడుతున్నది....!
ప్రణయము కన్న....!
బ్రతుకున మిన్న....!
వేరే ఏముందీ....?.... .... ॥పాలవంటి॥

జీవితమే - నవ్వింది....!
అనుభవమే - కోరింది....!
వలపే తుమ్మెదవోలే చెలరేగింది....!
విరహములో కూడా సుఖమే ఉంది....! ॥పాలవంటి॥

కన్నుల్లో - కథ ఉంది....!
కౌగిలిలో - మధువుంది!
కలలా ఉయ్యాలలో - కైవల్యముంది....!
మనిషికి మమతుంటే - కొదవేముంది....?
॥పాలవంటి॥

7 పాట   పాడినది : జానకి & పి.బి.శ్రీనివాస్

గౌరి & విజయ్

గౌరి : కనులే కలసే వేళ!
పలికే కమ్మని జోల!
జలపాతమల్లె - ఉరికేను మనసు - ఏలా....?

విజయ్: కలలో మెలకువ లీలా..!
రగిలే తీయని జ్వాలా..!
జలపాతమల్లె - ఉరికేను మనసు - ఏలా..?

గౌరి : ఆగక మోహం - ఆరడి సేయ!
సిగ్గే కాళ్ళకు - పగ్గం వేయ..!
సిగలో పూవులు - చెలుని చెంతకూ..
పో! పో! పో! పొమ్మని పలుకును - ఏలా..?

విజయ్: హృదిలో కోయిల "ఓ" యని కూయ!
తలపుల వాకిట - వలపులు పూయ!
పాలవెన్నెలే - పూల పానుపై....
రా! రా! రా! రమ్మని పిలుచును - ఏలా....

గౌరి : మక్కువతో ఒక చక్కనివాడు!
పక్కన చేరీ - మెచ్చిన నాడు....!
చెక్కిలిపైన - గులాబిపూలు....
ఘుం! ఘుం! ఘుం! ఘుంమ్మని విరియును..ఏలా..?

విజయ్: పొదల చాటునా - ప్రేయసి నిలువ....!
అదరే పెదవుల - సుధలే పిలువ....!
గుండెల దాగిన - గండుతుమ్మెద....
ఝుం! ఝుం! ఝుం! ఝుంమ్మని పాడును - ఏలా..?


పాట 8   పాడినది : జానకి & లత

గౌరి & ప్రియంవద

గౌరి : కొండజాతి - కోడెనాగు - బుట్టలో ఉందమ్మా....!
చేయివేస్తే - బుస్సుమంటది - భద్రం బుల్లెమ్మా!
అటుమొన్ననె పొరవిడిచింది....!
అడివంతా - తెగ నడిచింది....!
అడ్డొచ్చిన వాళ్ళందరినీ
కాటేసింది....! ఏయ్ పిల్లా!.... ॥కొండజాతి॥

ప్రియంవద ! ఎన్నెన్నో పాములు చూశా!
ఎన్నిటికో కోరలు తీశా....!
భయపడకోయ్ బంగరు మావా కనికట్టు నేర్చా!
మల్లినాగు! ఉల్లినాగు! మొగలినాగు! ఏదైన
ఆడిస్తా! పాడిస్తా! కరిస్తే విషాన్ని కక్కిస్తా....!
॥కొండజాతి॥

ఆ వరసే వెయ్యి మావా!
నాగస్వర మాపకు మావా!
పగబట్టిన నాగరాజు – పడగవిప్పి ఆడాలి!
పడగ పైన అడుగేసి – పసందైన చిందేసి!
నిలవేసి – పడవోసి – చక్కని మణి చేపట్టాలి!
॥కొండజాతి॥



సాంకేతికనిపుణులు :

కథ, సినిమా అనుకరణ :

S. భావనారాయణ

మాటలు, పాటలు	....	వీటూరి
సంగీతం :	....	కోదండపాణి
కెమెరా	....	వేణు
నృత్యం	....	చోప్రా
ఎడిటింగ్	....	కె.యస్.ఆర్. దాస్, ఆర్. రాజన్
ఆర్టు	....	పి. ఎన్. మీనన్
దుస్తులు	....	బి. నారాయణరావు
మేకప్	....	వీర్రాజు. మాధవయ్య
సౌండ్	....	మోహన సుందరం
ప్రొసెసింగ్	....	కృష్ణ అయ్యర్ (గోల్డెన్ సినీ లేబరేటరీస్)
స్టంట్స్	....	మాధవన్
స్టిల్స్	....	గంగాధరరావు
పబ్లిసిటీ	....	గంగాధర్
ప్రెస్ పబ్లిసిటీ	....	నవరంగ్
సహాయదర్శకులు	....	కృష్ణకిశోర్, అంజన్
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	....	ఎ. పూర్ణచంద్రరావు
స్టుడియో	....	గోల్డెన్

నిర్వహణ : S. భావనారాయణ

ఆంధ్ర, సీడెడ్. నైజామ్ :

ది పూర్ణా పిక్చర్స్ (ప్రై) లిమిటెడ్,

మైసూర్ :

దేవీ ఫిలిమ్స్ (ప్రై) లిమిటెడ్. బెంగుళూరు

తారాగణం :

కాంతారావు

రాజనాల

రాజబాబు

ప్రభాకరరెడ్డి

చదలవాడ

పేకేటి

కె. వి. యస్. శర్మ

రాజశ్రీ

ఎల్. విజయలక్ష్మి

గీతాంజలి

జయంతి

వాణిశ్రీ

&

కె. యస్. రెడ్డి

మహంకాళి వెంకయ్య

రమేష్

లక్ష్మయ్య చౌదరి

కాకరాల

—:నేపథ్యగాయకులు:—

పి. బి. శ్రీనివాస్, మాధవపెద్ది సత్యం, ఎస్. జానకి.

జమునారాణి, బెంగుళూరు లత.

దర్శకత్వం : G. విశ్వనాధం

నిర్మాత : Y. V. రావ్

కాంతి ప్రెస్, విజయవాడ-2.